సమయం...రాత్రి తొమ్మిది గంటలు!

ఆటోలోంచి దిగాడు మనోహర్. నేలను చిల్లులు చేస్తున్నట్లుగా కురుస్తున్న వాన చినుకుల్ని తప్పించుకోవడానికి ఒక చెయ్యి తల పైన పెట్టుకొని ఆటోవాడికి డబ్బులిచ్చి పరుగులాంటి నడకతో బస్ స్టేషన్‌లోకి వచ్చాడు. ఆ కాస్త వ్యవధిలోనే అతని శరీరం వానకి పూర్తిగా తడిసిపోయింది.



# అనుకోకుండా ఒక రాత్రి!

యస్వీ కృష్ణ

ఒక్కసారి తల విదిలించి జేబులోంచి సిగరెట్‌ని తీసి వెలిగించాడు. అతనికి చాలా హుషారుగా వుంది. అదంతా కళ్లలో ఆనందంగా తొణికిసలాడుతోంది. తను సిటీకి వచ్చిన పని దిగ్విజయంగా పూర్తి కావడంతో మనసంతా ఉత్సాహంతో నిండిపోయింది.

ఒకసారి టైం చూసుకున్నాడు... తొమ్మిందిపావు అవుతోంది. 'తమ ఊరికి ఈ సమయంలో బస్సు వుందా? లేదా? అనుకుంటూ 'ఎంక్వైరీ'లో కనుక్కుందామని నడిచాడు.

వర్షం మరీ పెద్దదవడంతో ఒళ్లంతా చలితో సన్నగా ఒణుకుతోంది. గబగబా అడుగులు వేస్తున్న అతను చూసుకోకుండా ఎదురుగా వస్తున్న ఓ అమ్మాయిని గుద్దుకున్నాడు.

ఆ హఠాత్పరిణామానికి ఓ క్షణం పాటు నివ్వెరపోయాడు మనోహర్. అనుకోకుండా జరిగిన ఆ సంఘటనకి ఆ అమ్మాయి భయపడింది కాబోలు- అందమైన కళ్లని గుండ్రంగా తిప్పుతూ వైపు గుర్రుగా చూసింది.

మనోహర్ ఒక్క క్షణం తనను తాను మరిచిపోయాడు. ఆ అమ్మాయిని చూస్తూ నోట మాట రానట్లు అలాగే నిల్చుండిపోయాడు. అతడెంతో మంది అమ్మాయిల్ని చూశాడు కానీ, ఇంత అందమైన అమ్మాయిని చూడడం గానీ, మనసు ఇంతగా చలించడం ఇంతకుమునుపు ఎన్నడూ జరగలేదు.

ఆ అమ్మాయి వంకే చూస్తూ-'వావ్...బ్యూటీఫుల్'! అని అనుకున్నాడు. అంతలోనే తేరుకుని ''సారీ అండీ...చూసుకోలేదు. ఐ యామ్ రియల్లీ వెరీ సారీ....'' అన్నాడు రిక్వెస్టింగ్‌గా...

ఆమె మాట్లాడలేదు. కిందపడ్డ బ్యాగు, పుస్తకాలూ తీసుకొని ఓసారి అతని మొహంలోకి తీక్షణంగా చూసి, వడివడిగా ముందుకెళ్లిపోయింది.

ఆమె ముఖంలో ఏదో కంగారుని కనిపెట్టాడు మనోహర్. చల్లగా వీస్తున్న గాలి వల్లో, లేక ఆమెని ఆవరించిన ఆందోళన వల్లనో ఆమె పెదవులు కంపిస్తూండడం కూడా అతడి దృష్టిని దాటిపోలేదు.

కాసేపటికి తేరుకొని గట్టిగా తల విదిలించి ఎంక్వైరీ రూం వైపు కదిలాడు.

ఆశ్చర్యం!!.... ఆ అమ్మాయి కూడా అటువైపే వస్తోంది.

ఆమె మనోహర్‌ని పట్టించుకోకుండా అతడి ముందునుంచే వడివడిగా వెళ్లి ఎంక్వైరీ కౌంటర్‌లోని వ్యక్తిని కంగారుగా అడిగింది. "వెంకటాపురానికి వెళ్లాల్సిన బస్ ఇంకా రాలేదు... ఎప్పుడొస్తుందండీ?"

"ఆ ఊరి బస్ ఫెయిల్ అయిందమ్మా! ఆ బస్‌ని క్యాన్సిల్ చేశారు. ఇప్పుడిక బస్ లేదు.... ఉదయం ఆరున్నరకి వేరే బస్ వుంది" చెప్పాడతను.

ఆ మాటలకి పక్కనే బాంబ్ పేలినట్లు అదిరిపడింది ఆ అమ్మాయి. తన పెద్ద పెద్ద కళ్లలో ఒక్కసారిగా కన్నీళ్లు సుడులు తిరిగాయి. ముఖమంతా ఆందోళన అలుముకుంది. భయంతో నిలువునా వణికిపోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఆమె ఏమీ మాట్లాడలేదు. మౌనంగా అక్కడ్నించి కదిలింది.

మనోహర్ ఆమె వైపు ఆశ్చర్యంగా చూశాడు. అంత భయానికి ఎందుకు గురవుతోందో అతనికి అర్థం కాలేదు. ఆమెని కళ్లతోనే నిశితంగా పరికించాడు. ఆమె అందానికి నిజంగానే అతని గుండె లయ తప్పింది.'ఈమెని పెళ్లి చేసుకునే వాడెవడో కానీ నిజంగా చాలా అదృష్టవంతుడు!' అని అనుకోకుండా వుండలేకపోయాడు.

"ఆఁ...మీరెక్కడికివెళ్లాలి?" కౌంటర్‌లోని వ్యక్తి మాటలకి ఈ లోకంలోకి వచ్చాడు మనోహర్.

తను వెళ్లవలసిన ఊరి బస్ గురించి అడిగాడు.

"ఏడవ నెంబర్ ప్లాట్‌పారం మీదకి మరో పదినిముషాల్లో వస్తుంది!" చెప్పాడతను.

"థ్యాంక్యూ" అంటూ ముందుకి కదిలాడు మనోహర్. కానీ, అతడి మనసంతా ఆ అమ్మాయే ఆక్రమించింది. ఒంటరిగా ఇంత రాత్రి వేళ ఈ వర్షంలో ఎక్కడికెళ్లాలో తెలీక, దిక్కుతోచని స్థితిలో వున్నట్లు అనిపించింది మనోహర్‌కి. ఆమె గురించి తెలుసుకోవాలని ఆరాటంగా కూడా వుంది.

ఆమె వెళ్లిన వైపు దృష్టి సారించాడు. ఆ అమ్మాయి అక్కడే గోడవారగా ప్రయాణీకుల కోసం వరుసగా వేసి వున్న బెంచీల్లో ఒక దాని మీద కూర్చొని వుంది. ఆమె ఎంతగా నిగ్రహించుకుందామని ప్రయత్నిస్తున్నా.... ఆమె కళ్లు వర్షించడానికి సిద్ధంగా వున్నట్లే అనిపించింది మనోహర్‌కి.

పసుపు రంగు చుడీదార్‌లో...అప్పుడే విచ్చుకున్న లేతగులాబీలా కనిపిస్తోందామె. పాలూ, తేనె కలగలసిన వర్ణంలో మేనిఛాయ....అందమైన ముఖారవిందం...పుష్టిగా రూపుదిద్దుకున్న శరీర సౌష్టవం... బ్రహ్మ చాలా శ్రద్ధ తీసుకొని సృష్టించినట్లుగా వుందా అమ్మాయి. 'ఇంత అందాన్ని శాశ్వతంగా సొంతం చేసుకోవడానికి ఆమె భర్తగా వచ్చేవాడెవడో కానీ రియల్లీ లక్కీఫెలో' మరోసారి అనుకున్నాడు.

ఇందాక 'డ్యాష్' ఇచ్చినప్పుడు ఆమె దేహం నుండి వెలువడ్డ పరిమళం ఇంకా అతనికి గుర్తుంది. అసలే వర్షాకాలం... రాత్రి తొమ్మిదిన్నర దాటింది... ఒంటరిగా ఓ కన్నెపిల్ల...'ఎవరైన సహాయం చేస్తారేమో!' అన్నట్లుగా ఆమె చూపులు! అసలు ఎవరావమ్మాయి? అలా ఒంటరిగా బస్‌స్టాప్‌లో ఉండాల్సిన కారణం ఏమిటి? ఆమె వెళ్లాల్సిన బస్ క్యాన్సిల్ అయిందని ఇంతకు ముందే ఎంక్వైరీలో చెప్పారు. కాబట్టి ఆమె తెల్లవారే వరకూ ఇక్కడే వుండాలి. అంటే... ఈ సిటీలో ఆమెకి తెలిసిన వారెవ్వరూ లేరేమో...?! అందుకే ఆ మొహంలో అంత కంగారు, భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి కాబోలు.

మనోహర్‌కి ఫ్లాష్‌గా ఒక ఆలోచన వచ్చింది....'తన ఆలోచనే నిజమైతే– ఆ అమ్మాయిని మెల్లిగా మాటల్లోకి దించి... ఈ రాత్రికి ఏ లాడ్జికో తీసుకెళ్లి....'

ఆ తర్వాత ఆలోచించలేకపోయాడు. ఆ ఊహతోనే అతని ఒళ్లు జిల్లుమంది.

ఈ రోజు తనకీ అన్నీ కలిసొస్తున్నాయ్...తను ఈ సిటీకి వచ్చిన పని విజయవంతమైంది. అనుకున్నట్టుగా జరిగితే అందమైన అమ్మాయి పొందు కూడా లభిస్తుంది. 'ఈ అమ్మాయి సౌందర్యం ముందు ప్రపంచంలో ఇంకెవ్వరూ పనికిరారు' అనిపించింది. ఎలాగైనా ఆ అమ్మాయిని మచ్చిక చేసుకోవాలని ఆమె వైపు కదిలాడు. మెల్లిగా వెళ్లి ఆమె కూర్చున్న బెంచీ పైనే ఓ మూలగా కూర్చున్నాడు.

కొద్దిసేపు మౌనంగా వుండిపోయాడు. అతను అక్కడ కూర్చోవడం కూడా ఆమె గ్రహించే స్థితిలో లేనట్టుగా బిత్తర చూపులు చూస్తోంది. కాసేపయ్యాక మనోహర్ ధైర్యం తెచ్చుకొని మెల్లిగా అన్నాడామెతో–"హలో... ఎక్కడికెళ్లాలండీ మీరు?"

తల తిప్పి అతని వైపు చూసిందామె. కానీ, సమాధానం చెప్పలేదు. చూపులు మరల్చుకొని మౌనంగా వుండిపోయింది. మనోహర్ మళ్లీ అడిగాడు. చివ్వున చూసిందతని వైపు.

ఈసారి ఆమె ముఖంలో విసుగు కనిపించింది...' 'నేనెక్కడికి వెళితే మీకెందుకు?" అంది.

మనోహర్ ఓ క్షణం తడబడ్డాడు. అంతలోనే తేరుకొని ముఖంలోకి చిరునవ్వు తెచ్చిపెట్టుకుంటూ– "అది కాదండీ... ఇందాకట్నుంచి మిమ్మల్ని గమనిస్తున్నాను. మీరెందుకో ఆందోళన పడుతున్నారనిపిస్తోంది. పాపం... ఒంటరిగా వున్నట్టున్నారు. మీకు తోడుగా కూడా ఎవరూ లేరు. అందుకే మీ పరిస్థితిని చూసి అడిగాను. మరోలా భావించకండి!" అన్నాడు.

అతని మాటల్లోని సభ్యతకి శాంతించినట్టుంది అ అమ్మాయి.... "మా ఊరి బస్సు కాన్సిల్ అయ్యిందండీ! ఈ టైంలో బస్సు వుంటుందనే ధీమాతోనే టౌన్‌లో ఇంతసేపు వున్నాను. కానీ, ఇప్పుడా బస్సు క్యాన్సిల్ చేశారనగానే నా పై ప్రాణాలు పైనే పోయినట్టయింది!"ఆవేదనగా అంది.

"దీనికంత కంగారు పడడం దేనికండీ? ఇక్కడ మీకు కావలసిన వారెవరైనా వుంటే చెప్పండి–అక్కడి వరకూ నేను మీకు తోడుగా వచ్చి మిమ్మల్ని దిగబెడతాను...." అన్నాడు ఎంతో సౌమ్యంగా.

ఆమె అతని వైపు బేలగా చూసింది. "ఇక్కడ నాకు తెలిసిన వాళ్లెవరూ లేరు..." అలా అంటున్నప్పుడు ఆమె కళ్లలో నీళ్లు తిరగడం గమనించాడు.

మనోహర్ మనసు ఒక్కసారిగా ఆనందంతో నిండిపోయింది. తను ఊహించింది కరెక్టే! అంటే ఎక్కడకి వెళ్లాలో తెలియకే ఇలా కూర్చుండిపోయింది. తడిసిన ముత్యంలా మెరిసిపోతున్న ఆమెని అలా చూస్తుంటే అతనికి మతిపోతోంది. 'ఎలాగైనా సరే–తొందరగా మాటల్లో పెట్టు..' అంటూ అతని మనసు తొందరపెడుతుంటే....'మరి ఇప్పుడెక్కడికి వెళతారండీ...' ఆమె వైపు జాలిగా చూస్తూ అన్నాడు.

వర్షం మరీ పెద్దదైంది. చలిగాలి కూడా రివ్వున వీస్తుండడంతో ఆమె సన్నగా వణుకుతోంది. ఆ చలిని తట్టుకోలేకపోతున్నట్లు ఆమె ఒళ్లోని బ్యాగును గుండెలకి గట్టిగా హత్తుకుని కూర్చుంది.

"నేను ముందే చెప్పాను మానాన్నకి. 'ఒక్కదాన్ని వెళ్లాలంటే నాకు భయం నాన్నా!' అని వినలేదు... 'ఇక్కడ బస్సెక్కితే అక్కడ దిగుతావు. అక్కడ బస్సెక్కితే ఇక్కడ దిగుతావు. కాలేజీకి ఆటోలో వెళ్ళొచ్చావంటే సరిపోతుంది' అని తేలికగా అన్నాడు. ఇప్పుడు చూడు– ఎటు వెళ్లాలో తెలియక, ఈ వర్షంలో ఒంటరిగా బిక్కచచ్చిపోతున్నాను" ఆమె తనలో తానే అనుకుంటున్నట్లుగా బయటకే అనేసింది. ఆమె కళ్లల్లో నుండి కన్నీళ్లు ధారగా చెక్కిళ్ల మీదకి జాలువారుతున్నాయి.

చేతిలోని కర్చీఫ్‌తో కన్నీళ్లు తుడుచుకుంటోంది.

"మీరిలా భయపడకండి! నా మాట వినండి... మీరు కాసేపు ఏ భయం లేకుండా ప్రశాంతంగా వుండండి... అప్పుడు మీకు ఏదో ఐడియా వస్తుంది!" అంటూ ఆమెను అనునయించాడు మనోహర్.

ఆమె అతని మాటలకు వస్తున్న దుఃఖాన్ని అదిమి పెట్టడానికి ప్రయత్నించింది. బస్టాండ్‌లోని మిగతా ప్రయాణీకులు వారి వంక అదోలా చూస్తున్నారు. అది గమనించిన మనోహర్ "ముందు మీరు స్థిమితంగా వుండండి! చూడండి...చుట్టుపక్కల వాళ్లు మీ వంక ఎలా చూస్తున్నారో..." అన్నాడు.

అతడు చెప్పింది కరెక్టే! అందరూ తమ వంకే చూస్తున్నారు. ఆమె చప్పున ముఖాన్ని కర్చీఫ్‌తో తుడుచుకుంది. అతని మాటల్తో ఆమె కాస్త కుదుటపడినట్లుంది. అందుకే కొంచెం ప్రశాంతంగా వుండగలిగింది. ఏ దారీ లేక వున్న తనకి ఆ మాత్రం ఓదార్పు దొరకడంతో ఆమె రిలీఫ్‌గా ఫీలయింది.


'పోనీ... ఇక్కడ మీ ఫ్రెండ్స్ ఎవరైనా వున్నారా? ఐ మీన్ వాళ్లు మీకు పరిచయం లేకపోయినా మీకు తెలిసినవారు, మీ ఊరి వాళ్లు ఎవరైనా ఇక్కడున్నారేమో ఆలోచించండి..."

అతని మాటలకి ఆలోచనలో పడిందామె. కాసేపటి తర్వాత " ఆఁ.... వున్నారు...గోపాలరావు అంకుల్! ఆయన చాన్నాళ్లు మా వూళ్లో డాక్టర్‌గా పని చేసి ఈ మధ్యే సిటీకి వచ్చారు!" అంది ఉత్సాహంగా.

ఉస్సూరుమని నిట్టూర్చాడు మనోహర్. "చూశారా...కాస్త నిదానంగా ఆలోచిస్తే ఏదో ఒక దారి దొరుకుతుందని ముందే చెప్పానా? సరే... ఆయన అడ్రస్ వుంటే ఇవ్వండి. వెంటనే మిమ్మల్ని అక్కడ దిగబెడతాను...." అన్నాడు మనసులో మాత్రం ఈ అమ్మాయి చేజారిపోతోందే... అని బాధపడుతూ...

ఆమె రెండు నిమిషాలు ఆలోచించింది.

**అతడు చెప్పింది కరెక్టే! అందరూ తమ వంకే చూస్తున్నారు. ఆమె చప్పున ముఖాన్ని కర్చీఫ్‌తో తుడుచుకుంది. అతని మాటల్లో ఆమె కాస్త కుదుటపడినట్లుంది. అందుకే కొంచెం ప్రశాంతంగా వుండగలిగింది. ఏ దారీ లేక వున్న తనకి ఆ మాత్రం ఓదార్పు దొరకడంతో ఆమె రిలీఫ్‌గా ఫీలయింది.**




## యాంకర్‌గా షారుఖ్

టీవీ రంగం షారూఖ్‌కేమీ కొత్తకాదు. తొలిరోజుల్లో షారూఖ్ టి.వి. నటుడే. 'సర్కస్' లాంటి టీవీ సీరియల్స్‌లో నటించే ఆయన సినిమా రంగానికి వెళ్ళిపోయారు. ఇప్పుడు మళ్ళీ టీవీ రంగానికి తిరిగొస్తున్నారు. అయితే నటుడిగా కాదు, యాంకర్‌గా వస్తున్నారు. బిగ్‌బి అమితాబ్ యాంకర్‌గా 'కౌన్ బనేగా క్రోర్‌పతి' వీక్షకుల్ని ఎంతగానో అలరించింది. ఇప్పటికి రెండు భాగాలుగా ప్రసారమై ఎందర్నో ఆకట్టుకుంది. మూడో భాగం త్వరలో ప్రసారం కానుంది. ఆ భాగానికి అమితాబ్ కాకుండా షారుఖ్ యాంకర్‌గా వ్యవహరిస్తున్నారు. పాపులర్ గేమ్‌షో 'హు వాంట్స్ టు బి ఎ మిలియనీర్' ఆధారంగా నిర్మితమవుతున్న 'కౌన్ బనేగా క్రోర్‌పతి' మూడోభాగం జనవరి **2007** నుంచి ప్రారంభం కానుంది.

అయినా... ఆయన అడ్రస్ గుర్తుకురానట్టుంది. ఆ విషయం ఆమె ముఖంలోనే తెలిసిపోతోంది మనోహర్‌కి.

"ఛ...గుర్తురావడం లేదు. అందుకే అంటారు. ఎక్కడికైనా వెళ్లేటప్పుడు ముందు జాగ్రత్తగా అందరి అడ్రస్‌లూ దగ్గరుంచుకోవాలని! ఇప్పుడు తెలుస్తోంది...అలా చేయకపోవడం వల్ల ఎంత ఇబ్బంది పడాల్సి వస్తుందో..!" అంది నిరుత్సాహంగా.

"పోనీ... ఆయన ఫోన్ నెంబర్ ఏదైనా వుంటే చెప్పండి!" అన్నాడు మనోహర్. అది కూడా తెలీదన్నట్టుగా తలాడించింది.

అంతలోనే అన్నాడు మనోహర్.... "అయితే ఓ పని చేయండి. ఊర్లోని మీ ఇంటికి ఫోన్ వుంటే అక్కడకి ఫోన్ చేసి అడ్రస్ కనుక్కోండి.... మీ వాళ్లకి తెలిసే వుంటుంది కదా! ఒక వేళ తెలీకపోయినా వేరే వాళ్ల దగ్గర తెలుసుకొని మీకు ఇన్‌ఫర్మేషన్ అందిస్తారు..." అన్నాడు.

ఆ మాటలకు పోయిన ప్రాణం లేచొచ్చినట్లనిపించింది ఆమెకి. "నిజంగా నాకా ఐడియానే రాలేదండీ! ఛ...నేనెంత ఫూల్‌ని? మా ఇంటికి ఫోన్ చేసి నా పరిస్థితిని తెలిపితే మా నాన్నగారు వెహికల్‌పై వచ్చి నన్ను పికప్ చేసుకుని వెళతారు" ఆనందంగా అంది అమ్మాయి.

ఆమెకి ఆ ఐడియా ఇచ్చినందుకు తనని తానే మనసులో కసిగా తిట్టుకున్నాడు మనోహర్. 'అందివచ్చిన అందాన్ని అనవసరంగా వదులుకున్నావు గదరా ఫూల్!' అతని అంతరాత్మ అతన్ని ముల్లులా పొడిచింది. చేసేది లేక ఆమె వెనకాలే నడిచాడు.

దగ్గర్లో వున్న ఎస్‌టిడి బూత్‌లోకి వెళ్లి గబగబ నంబర్ డయల్ చేసింది ఆ అమ్మాయి.

అలా రెండు మూడు సార్లు ట్రై చేసినా లైన్ కలవకపోవడంతో షాపు వాడు ఆమె చేతిలోంచి ఫోన్ అందుకొని చెవి దగ్గర పెట్టుకొని ఆమె నెంబర్‌కి రీ డయల్ చేశాడు. రెండు నిమిషాల తర్వాత "సారీ మేడమ్...మీరు చేసిన నెంబరు తాలూకూ ఏరియాలో ఫోన్లు పనిచేయడం లేదు. వర్షం వస్తోంది కదా...బహుశా ఏ టెలిఫోన్ కేబులో తెగిపోయి వుంటుంది!" అన్నాడు ఫోన్ క్రెడిల్ చేస్తూ.

అతను చెప్పింది విని...మళ్లీ నీరసపడిపోయిందామె. వెనక్కి తిరిగి మనోహర్ ముఖంలోకి బేలగా చూసింది. మనోహర్ ఆమె వంక కంగారు పడవద్దంటూ సైగ చేసి "వెళ్దాం పదండి!" అంటూ పక్కనే వున్న హోటల్‌కి దారి తీశాడు. ఆమె తనకు తెలీకుండానే అతడిని అనుసరించింది.

హోటల్‌లోకి వెళ్లి కూర్చున్న తర్వాత ఆమె వద్దని వారిస్తున్నా అతనే చనువు తీసుకొని రెండు కాఫీలు ఆర్డర్ చేశాడు...కాదనలేకపోయిందామె. వేడి వేడి కాఫీ గొంతులోకి దిగగానే ఆవిరైపోయిన ఉత్సాహం అంతా తిరిగి ఊపిరిపోసుకున్నట్లు అనిపించిందామెకి. గబగబ కాఫీ కప్పు ఖాళీ చేసింది. ఆ తర్వాత బిల్ పే చేసి బస్ స్టేషన్‌లోకి వచ్చి మళ్లీ ఇంతకు ముందు కూర్చున్నచోటే కూర్చున్నారిద్దరూ.

ఆమె ఉన్నట్టుండి అంది..."మీరు చేసిన హెల్ప్‌కి చాలా థ్యాంక్సండీ! అయినా నా వల్ల అనవసరంగా మీకెందుకండీ శ్రమ? మీరెళ్లిపొండి... నా పాట్లేవో నేను పడతాను" అంది నొచ్చుకుంటున్నట్లుగా.

చిన్నగా నవ్వాడు మనోహర్. "మీరు ఏ ప్రాబ్లెమ్సులో వున్నారో సరిగ్గా నేనూ అదే ప్రాబ్లెమ్‌లో చిక్కుకున్నా. ఇందాక మీరు ఎంక్వైరీలో మీ ఊరి బస్సు గురించి అడుగుతున్నప్పుడే నేనూ మా ఊరి బస్సు గురించి అడిగాను. అప్పుడే జస్ట్ పదినిమిషాల క్రితమే బస్సు వెళ్లిపోయిందన్నారు!" అప్పటికప్పుడు అందమైన అబద్ధం అల్లి చెప్పాను.

అతను ఇంతకు ముందు ఎంక్వైరీ దగ్గర కనిపించడం గుర్తొచ్చిందామెకి. అతను చెప్పింది నిజమేననిపించింది. 'మరయితే ఇంకో బస్ కోసం వెయిట్ చేస్తున్నారా?' అనడిగింది.

"లేదండీ...నాక్కూడా రేపుదయం వరకూ బస్సులు లేవు. నాకు తెలిసినవాళ్లు కూడా ఇక్కడెవరూ లేరు. ఇక ఇక్కడే తెల్లవారే వరకూ జాగారం చేస్తూ కూర్చోవాలి.!" అన్నాడు కాస్త అసహనం నటిస్తూ.

ఆమె కళ్లల్లో మెరుపు మెరిసింది....'తనకి తోడుగా ఇతను కూడా ఉంటాడన్నమాట' అన్నట్టు.

"ఇంతకీ...మీరు ఒంటరిగా ఇక్కడికి ఎందుకు వచ్చినట్లు?" అడిగాడు కుతూహలంగా.

"అదా? నేను బిఇడి పూర్తి చూశాను. టీచర్ పోస్టు కోసం కౌన్సిలింగ్‌కి అటెండ్ కావాలని కాల్ లెటర్ వచ్చింది. ఉదయం పన్నెండు గంటల నుంచి కౌన్సిలింగ్ వుంది. తిరిగి మూడు గంటలకల్లా అయిపోతుంది. ఆ ధైర్యంతోనే నేను ఒంటరిగా వచ్చాను. అనుకున్నట్లుగానే మూడు గంటలకి కౌన్సిలింగ్ పూర్తయింది. సరిగ్గా అప్పటి నుంచే జోరుగా వర్షం కురవడం మొదలైంది. దాంతో కాస్త లేటుగా బస్‌స్టేషన్‌కి వచ్చాను. నేను వచ్చేసరికి నాలుగు గంటలకి వున్న మా వూరి బస్సు నాకు అందలేదు. ఇక చేసేది ఏమీ లేక ఎనిమిది గంటల బస్ కోసం ఉస్సూరమంటూ ఎదురు చూస్తూ కూర్చున్నాను. చివరికి ఆ బస్ కాన్సిల్ కావడంతో ఇలా ఇక్కడుండిపోవలసి వచ్చింది...." అంది.

ఆమె ఎంతో అప్‌సెట్ అయినదానిలా కనిపించింది మనోహర్‌కి. "మరేం ఫర్వాలేదు లెండి... నేను కూడా ఎలాగూ ఉదయం వరకూ ఇక్కడే గడపాలి కాబట్టి మీకు తోడుగా వుంటాను" అన్నాడు క్రీగంట ఆమెని పరిశీలనగా చూస్తూ. ఆమె అతని వైపు కృతజ్ఞతగా చూసింది.

"అన్నట్టు అడగడం మరిచిపోయాను... ఇంతకీ మీ పేరేంటి?" అడిగాడామెని.

ఆమె చెప్పింది విని "సుమ...చాలా బాగుంది. మీకు సరిగ్గా సూటైన పేరు...!" అన్నాడు.

అతని కాంప్లిమెంట్‌కి అందంగా సిగ్గుపడింది సుమ.

అంతకుముందున్న టెన్షన్ ఆమెలో కనిపించకపోవడంతో కాస్తంత రిలీఫ్‌గా ఫీలయ్యాడు మనోహర్. మెల్లిగా ఆమెని ముగ్గులోకి దింపాలని ఆలోచిస్తున్నాడు. ఆమెనీ, అంత అందాన్నీ అంత దగ్గరగా అలా చూస్తూ...అతను తాళలేకపోతున్నాడు. "అవు

నూ...మీరు భోంచేశారా?'' అని అడిగాడు.

చేశానన్నట్లుగా తలూపింది. ఆమె కళ్లు మాత్రం అది నిజం కాదని చెప్పకనే చెపుతున్నాయి.

''అబద్ధమాడినా అతికినట్లుండాలి అంటారు పదండి...వెళ్లి భోంచేద్దాం! ఇంకాస్త లేటయితే హోటళ్లు కూడా మూసేస్తారు. బస్సే కాదు మీల్స్ కూడా మిస్సవుతాం'' అన్నాడు లేచి నిలబడుతూ.

సుమ అతని వైపు ఇబ్బందిగా చూసింతది. ''ఫర్వాలేదు. మీరు భోంచేసి రండి...నేను ఇక్కడే కూర్చుంటాను'' అంది కొంచెం బిడియంగా.

''అదేంటండీ అలా అంటారు? వరద బాధితుల్లాగా మనమిప్పుడు మిస్సయిన బస్సు బాధితులం! ఒకరికొకరం ఆ మాత్రం సాయంగా వుండకపోతే ఎలా? మీరేమి ఆలోచించకుండా పదండి...'' అన్నాడు ఆమెని తొందరపెడుతున్నట్లుగా.

అన్యమనస్కంగానే అతన్ని అనుసరించింది సుమ.

***

''అబ్బా...బాగా చలిగా వుంది కదండీ...'' భోజనం చేశాక చలికి వణుకుతూ అంది సుమ.

బయట వర్షం రానురాను పెద్దదవుతోంది... ఇప్పట్లో తగ్గే సూచనలేవీ కనిపించలేదు. మనోహర్‌కి కూడా చలిగానే అనిపిస్తున్నా ఆమె ముందు అతను బయటపడడంలేదు.

తెలుగు సినిమాలోలాగా తన ఒంటి పైనున్న షర్ట్ విప్పి ఆమెకి ఇవ్వాలనుకున్నాడు. కానీ, లోపల బనియన్ కూడా లేకపోవడంతో ఆ ఆలోచనని విరమించుకున్నాడు.

''ఒక్క నిమిషం వుండండి.... బయట ఏదైనా షాపులో ఒక దుప్పటి కొనుక్కొస్తాను...'' అంటూ లేవబోయాడు.

''భలేవారే! ఈ ఒక్కరాత్రి కోసం దుప్పటి కొనుక్కురావడం ఏమిటండీ... ఎలాగోలా గడిచిపోతుంది లెండి!'' అంది అలాగే వణుకుతూ. అతడింకేమీ మాట్లాడలేదు.

ఇద్దరూ హోటల్ లోంచి మళ్లీ బస్‌స్టేషన్‌లోకి వచ్చి కూర్చున్నారు.

అప్పటికి సమయం పదిన్నర దాటింది! బస్టాండ్‌లో జనం పలుచబడిపోతున్నారు. వీరిద్దరూ మాత్రం అలాగే చలికి వణుకుతూ అక్కడే కూర్చుని వున్నారు. రెండు చేతుల్ని గట్టిగా బిగించి మోకాళ్ల చుట్టూ పెనవేసి, చుబుకాన్ని మోకాళ్లకి ఆనించుకొని కూర్చుంది సుమ. ఆమె ఎంత అదుపు చేసుకోవాలనుకున్నా వణుకుతూనే వుంది. ఆమె చలిని భరించలేకపోవడం గమనించి అన్నాడు మనోహర్.

''తప్పుగా అనుకోనంటే నేనొకటి చెప్తాను. బట్... మీరు మిస్‌అండర్‌స్టాండ్ చేసుకోవద్దు మరి!''

''చెప్పండి...'' అంది వణుకుతూనే. చలి తీవ్రతకి ఆమె కంఠం కూడా తడబడుతోంది.

''ఇక్కడే ఏదైనా లాడ్జ్‌లో రూమ్ తీసుకొని ఈ రాత్రికి అక్కడే ఉండిపోదాం... ఈ చలిని తట్టుకోవడానికి కాస్త దుప్పట్లయినా దొరుకుతాయి. నా మాటల్లో ఎలాంటి దురుద్దేశం లేదండి...మీరిలా తెల్లవారే వరకూ చలికి వణుకుతూ కూర్చుంటే అంత మంచిది కాదనిపించింది....అంతే'' అన్నాడు. అన్నాడే కానీ, ఆమె రియాక్షన్ ఎలా వుంటుందోనని అతడి మనసులో భయంగానే ఉంది.

''ఇక్కడే ఏదైనా లాడ్జ్‌లో రూమ్ తీసుకొని ఈ రాత్రికి అక్కడే ఉండి పోదాం... ఈ చలిని తట్టుకోవడానికి కాస్త దుప్పట్లయినా దొరుకుతాయి. నా మాటల్లో ఎలాంటి దురుద్దేశం లేదండి...మీరిలా తెల్లవారే వరకూ చలికి వణుకుతూ కూర్చుంటే అంత మంచిది కాదనిపించింది....అంతే''

ఆమె అతని వైపు చూసింది...చాలా నిశితంగా, ఆపాదమస్తకం తీక్షణంగా చూసింది. ఆమె మనసులో ఎన్నో ఆలోచనలు, అనుమానాలు! ఓ మగాడితో ఒకే రూమ్‌లో కలిసుంటే అతను ఊరికే వుంటాడా? తన లాంటి అందమైన కన్నెపిల్లని కళ్లముందు పెట్టుకుని ఏమీ చేయకుండా ఉండిపోతాడా?''

ఆమె సందేహాన్ని గ్రహించినట్టుగా ''నేను వేరే రూమ్ చూసుకొంటానండీ!'' అన్నాడు వెంటనే.

ఎందుకో... ఆమె ఏమీ మాట్లాడలేదు. కాసేపు ఏదో ఆలోచిస్తూ వుండిపోయింది. తల తిప్పి మరోసారి మనోహర్ వైపు పరిశీలనగా చూసింది. ఆ తర్వాత భుజానికున్న బ్యాగ్‌ని ముందుకు లాక్కొని దాని జిప్ తెరిచి లోపల ఏదో వెతకసాగింది.

ఆమె దేని గురించి వెతుకుతోందో ఎందుకు వెనకాడుతోందో అర్థమైనట్లుగా ''డబ్బు గురించి మీరేం వర్రీ కాకండి. ఇద్దరికీ అయ్యే ఖర్చు నేనే భరిస్తాను'' అన్నాడు మనోహర్ ఠకీమని.

ఆమె తన బ్యాగ్‌లోకి, అతని ముఖంలోకి మార్చి మార్చి చూసింది. అతని మాటల్లో ధ్వనించిన నిజాయితీకో, అతను తన గురించే ఆలోచిస్తున్నాడు కదా... అన్న భావన వల్లో తెలీదు...తన సమాధానం కోసం ఆత్రంగా చూస్తున్న అతని ముఖంలోకి చూసి ఇబ్బందిగా నవ్వి 'సరే' అంది.

'యురేకా...' అంటూ అతనికి ఒక్కసారి ఎగిరి గంతేయ్యాలనిపించింది. 'ఇక ఈరోజు రాత్రి తను స్వర్గసుఖాలను అందుకోవడం ఖాయం' అని మనసులో అనుకున్నాడు. తన దేహదారుఢ్యం అందమైన ముఖం, అమ్మాయిలు అబ్బాయిలో కోరుకునే లక్షణాలన్నీ తనలో వున్నాయని ప్రతి రోజూ అద్దంలో చూసుకుంటూ తను అనుకునేవన్నీ నిజమేనని నిరూపణ అయ్యిందిప్పుడు.

మరో పదినిమిషాల్లో ఒక లాడ్జి ముందు ఆటోలో దిగారిద్దరు.

''సారీ సర్... ఒక్కటే గది ఖాళీగా వుంది. అదీ సింగిల్ రూమ్!'' అన్నాడు రిసెప్షనిస్ట్.

'ఎలాగా?' అన్నట్లు సుమ వైపు చూశాడు మనోహర్. తన మనసులోని సంతోషం ముఖంలో కనిపించకుండా జాగ్రత్తపడుతూ. ఆమె చలికి బాగా వణుకుతోంది. ఆటోలో ఎంత జాగ్రత్తగా కూర్చున్నా వర్షపు జల్లుకి ఆమె చుడీదార్ పూర్తిగా తడిసి ముద్దయిపోయింది. ఇంత దూరం వచ్చి తిరిగి వెళ్లడం ఎందుకనుకుందేమో.. కాస్త ఇబ్బంది పడుతూనే ''సరే... ఒక్క రూమే తీసుకుందాం'' అంది

రిసెప్షనిస్ట్ ఒకసారి వారిద్దరి వంకా అనుమానంగా చూశాడు. విషయాన్ని ఉన్నదున్నట్టుగా చెప్పారిద్దరూ. వారినీ, వారి పరిస్థితిని చూసి ఇంకేం మాట్లాడలేదతడు. మనోహర్ పేరు మీద రూమ్ బుక్ చేసి తాళం చెవిని వారికి ఇచ్చి రూమ్ నెంబర్ చెప్పాడు.

***

ఇప్పుడెలా వుంది? రూమ్‌లోకి వచ్చిన ఇరవైనిమిషాల తర్వాత అడిగాడు మనోహర్.

అప్పటికి లాడ్జివాడు ఇచ్చిన టవల్స్‌తో ఇద్దరూ తలలు తుడుచుకొని రూమ్‌బోయ్‌తో పక్కనే వున్న రెస్టారెంట్ నుంచి తెప్పించుకున్న వేడి వేడి పాలు చెరో గ్లాసు తాగారిద్దరూ.

''బావుంది...'' అంటూ ఖాళీ చేసిన పాల గ్లాసుని పక్కనే వున్న టీపాయ్ మీద పెట్టి, బెడ్‌పై నున్న రగ్గుని ఒంటికి చుట్టుకొని కూర్చుండిపోయింది సుమ.

మనోహర్ నడుచుకుంటూ వెళ్లి గది తలుపులు మూసి గొళ్లెం పెట్టి, టవల్‌తో మెడ, ఛాతీ తుడుచుకుంటూ మెల్లిగా ఒంటిపై నుండి షర్ట్ విప్పాడు. తన చర్యకి ఆమె రియాక్షన్ ఎలా వుందోనని ఓరగా చూశాడామె వంక. అలాంటిదేమీ ఆమెలో కనిపించకపోగా...అతను అర్ధనగ్నంగా వుండడం చూసి కాసింత సిగ్గుపడ్డట్లుగా ముడుచుకుపోయిందామె.

ఆమెని వీలైనంత తొందరగా 'ఆ' ఫీలింగ్‌లోకి లాక్కురావాలని అతని ఆలోచన. అన్నీ అనుకున్నట్టుగానే జరుగుతున్నాయి. పైగా అంతకుముందు ఆమె తాగిన పాలలో మత్తు కలిగించే టాబ్లెట్లు రెండు ఆమెకి తెలీకుండా కలిపాడు తను. ఆమె మత్తులోకి వెళ్లగానే ఆమె అందాలన్నింటిని తనివితీరా ఆస్వాదించాలని అతని పథకం.

విడిచిన చొక్కాని గోడకున్న కొక్కేనికి తగిలిస్తూ '' అన్నట్టు సుమగారూ... మీ పేరు, మీ గురించి చెప్పారు కానీ...నా పేరేంటో, నా వివరాలేంటో అడగలేదేంటి? ముక్కూ మొహం తెలీని వాడితో ఇలా ఒకే రూమ్‌లో రాత్రంతా ఉండాల్సి వచ్చినందుకు భయంగా లేదా?'' అన్నాడు. కాసేపట్లో ఆమె పరువాన్ని ఆసాంతం సొంతం చేసుకోబోతున్నందుకు మనసులోనే మురిసిపోతూ..

''మీ గురించి నాకెందుకు తెలీదు? మీ పేరు మనోహర్ కదూ?'' అంది.

ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడతను. ''ఇందాక రిసెప్షన్‌లో నా పేరు, వివరాలు రిజిస్టర్‌లో రాస్తుంటే చూశారా?'' అన్నాడు ఆమె కళ్లలోకి గుచ్చి గుచ్చి చూస్తూ.

''కాదు...'' అంటూ పక్కకి తిరిగి మంచం పక్కనే పెట్టిన తన బ్యాగ్ అందుకొని అందులోంచి ఓ కవర్ తీసింది. ఆ కవర్‌లోని ఫోటో బయటకు లాగి అతనికిస్తూ అంది '' ఇది మీ ఫోటోనే కదా?''

నివ్వెరపోయి చూశాడామె వంక. ''అవును... ఇది నా ఫోటోనే! ఇది... ఇది... మీ దగ్గరికెలా వచ్చింది?'' అన్నాడు. ఫోటో వైపు, ఆమె వైపు అయోమయంగా చూస్తూ.

అతడి మాటలు వినిపించుకోకుండా అంది. ''ఇక మీ గురించి వివరాలు చెప్తాను వినండి....!''

బిత్తర చూపులతో ఆమె వంకే గుడ్లప్పగించి చూస్తూ... ఆమె చెప్పేది వినసాగాడు మనోహర్.

***

సరిగ్గా రెండు నెలల తర్వాత....

''అరెరె... ఎంత చెప్పినా నమ్మవేంటి?'' విసుగ్గా అన్నాడు మనోహర్.